RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

ప్రజాగళం
తెలుగు దినపత్రిక

శనివారం 26 - 09 - 2026

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

### -గచ్చిబౌలి విప్రో సర్కిల్‌లో కాంస్య విగ్రహం

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన భారత మాజీ ప్రధాని దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ కాంస్య విగ్రహాన్ని శనివారం ఆయన జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి, అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అందించిన చారిత్రాత్మక సేవలను స్మరించుకున్నారు. విప్రో సర్కిల్‌లో నెలకొల్పిన ఈ విగ్రహం కేవలం ఒక స్మారకం మాత్రమే కాదని, దేశ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర, ఆర్థిక దూరదృష్టి , నిరాడంబర నాయకత్వాన్ని భావితరాలకు గుర్తుచేసే నిత్య స్ఫూర్తి అని కొనియాడారు.

# రాష్ట్రంలోనే ప్రత్యేకం ఇందూరు వినాయకుడి శోభాయాత్ర

### - జెండా ఊపి ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..

### - దుబ్బ చౌరస్తా నుంచి వినాయకుల బావి వరకు రథం వెంట ఎమ్మెల్యే..









ఇందూరు: రాష్ట్ర రాజధాని తర్వాత ఇందూరులోనే అత్యంత ప్రతిష్టా త్మకంగా వినాయకుడి శోభాయాత్ర కొనసాగుతుందని, ఎంతో ఘన చరిత్ర ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని దుబ్బ చౌరస్తాలో శుక్రవారం రథయాత్రను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వాతంత్ర ఉద్యమంలో ఐక్యత కోసం బాలగంగాధర్ తిలక్ ఇచ్చిన పిలుపుమేరకు ఇందూరులోనూ వినాయకుడి రథయాత్ర ప్రారంభించారని గుర్తు చేశారు. 21 జతల ఎడ్లతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర నగరంలోని ప్రధాన వీధుల మీదుగా ముందుకు సాగుతుందన్నారు. యువత భక్తమార్గంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, ఇందుకు ఇందూరు యువతే నిదర్శనమన్నారు. వందేళ్లుగా రథం శోభాయాత్ర సాంప్రదాయం కొనసాగుతుందన్నారు. ప్రధానంగా నగరంలోని పలు కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు శోభాయాత్ర ఆద్యాంతం సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## సార్వజనిక గణేష్ శోభాయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ నగరంలో నేడు వినాయక్ బావి వద్ద మరియు దుబ్బ ప్రాంతం నుంచి ప్రారంభం కానున్న సార్వజనిక గణేష్ శోభాయాత్ర సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, క్షుణ్ణంగా పర్యవేక్షించారు. శోభాయాత్ర సాగే మార్గంలో పోలీస్ బందోబస్తు , ట్రాఫిక్ నియంత్రణ , ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చేపట్టిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు , ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ సిబ్బంది మోహరింపు తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే శోభాయాత్రలో పాల్గొనే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో సజావుగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని రకాల భద్రతా చర్యలను చేపట్టిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## కమాండ్ కంట్రోల్ హాల్ నుంచి గణేష్ నిమజ్జన ఏర్పాట్లను 200 సి. సి కెమెరాలు పర్యవేక్షణ



వినాయక నిమజ్జనం సందర్భంగా నిజామాబాద్ నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం జరిగేలా పోలీస్ శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, కమాండ్ కంట్రోల్ హాల్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ ద్వారా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. నగరంలోని ప్రధాన రహదారులు, నిమజ్జన మార్గాలు, విగ్రహాల తరలింపు ప్రాంతాలు, ట్రాఫిక్ రద్దీ ఏర్పడే ప్రదేశాలు, నిమజ్జన కేంద్రాల వద్ద పరిస్థితులను సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తూ, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు , గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి , నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా , సురక్షితంగా నిర్వహించుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కమాండ్ కంట్రోల్ హాల్ నుంచి నిరంతర నిఘా ఏర్పాటు చేయడం ద్వారా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించారు.

# రైతుల రోడ్డును మూసివేస్తున్న రియల్ ఎస్టేట్ యాజమాన్యం

### .. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సహకరిస్తున్న చుట్టుపక్కలదళారులు



ఇందల్వాయి సెప్టెంబర్ 25 మండల పరిధిలోని ఇందల్వాయి గ్రామ శివారులో 1139 సర్వే నెంబర్ నుండి దళితుల భూములకు వెళ్లే రోడ్డును రియల్ ఎస్టేట్ వ్యాపారులు గోపిరెడ్డి ఇర్భన్న శ్రీనివాస్,కోమటి పద్మ గంగాధర్,వారితో పాటు కొందరు దళారులు సహకరిస్తుండడంతో రైతులు పంట పొలాలకు వెళ్లే రోడ్డును మూసి వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే రోడ్డు మూసి వేయడానికి హద్దులు తీసుకువచ్చి సంబంధిత రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు పేద,మధ్యతరగతి రైతులు అధిక సంఖ్యలో ఉన్నారు, వారి పంట పొలాల్లోకి వెళ్లాలంటే నరకయాతనగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు రోడ్డును సర్వే చేయించి రోడ్డు మార్గం కు హద్దులు చూపించాలని కోరుతున్నారు. గతంలో ఉపాధి హామీలో 2013 సంవత్సరంలో ఉపాధి కూలీలతో 18 ఫీట్ల విడల్పుతో రోడ్డు నిర్మాణం పనులను చేయించుకున్నట్లు చుట్టుపక్కల రైతులు తెలిపారు.దీనిపైన తక్షణమే రెవెన్యూ శాఖ అధికారులు తాహసిల్దార్ స్పందించి రోడు పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. దీనికి చుట్టుపక్కల సంబంధిత రైతులు అంగీకార పత్రం గతంలో 2013 సంవత్సరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఇవ్వడం జరిగిందన్నారు.కావున మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మరోసారి ఉపాధి హామీ పనిలో కూలీలతో రోడ్డు మనమత్తులు చేయించి కూలీలకు రాకపోకలకు సౌకర్యంగా కల్పించే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల రైతులు దళిత మాల,మాదిగ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నీటిలో భారీ గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి

### ఊమ్మెడ బ్రిడ్జి వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ సిటీ , సెప్టెంబర్ 26 (ప్రజాగళం ) గణేష్ నిమజ్జనం సందర్భంగా నందిపేట్ మండలం ఊమ్మెడ బ్రిడ్జి వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గోదావరి నదిలో గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పరిశీలించారు. ముఖ్యంగా భారీ గణేష్ విగ్రహాలను గోదావరి నీటిలో నిమజ్జనం చేసే సమయంలో నిర్వాహకులు, భక్తులు అత్యంత జాగ్రత్తగా వ్యవహ రించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. భారీ విగ్రహాల నిమజ్జనం సమయంలో ఎవరూ ప్రమాదకరంగా నీటిలోకి వెళ్లకుండా చూడాలని , పోలీస్ సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతంలో భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు ,సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ మరియు ప్రజల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు సహకరించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, కోరారు. ఈ సందర్భంలో భారీ వినాయకుల నిమజ్జనం కోసం భారీ క్రేన్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ ఎన్. శుభం ప్రకాష్, సిటిసి ఎసిపి రాజశేఖర్ , ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి , నందిపేట్ ఎస్సై ఎన్. వినయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మానసిక దివ్యాంగ విద్యార్థులకు మేమున్నామంటూ మనోధైర్యం కల్పించాలి.




### – స్నేహ సొసైటీలో ఘనంగా పండిత్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు.
### – ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ కూరగాయల ఉమారాణి.

నిజామాబాద్ సిటీ , సెప్టెంబర్ 26(ప్రజాగళం ) అంధ,మానసిక దివ్యాంగ విద్యార్థులకు మేమున్నామంటూ మనోధైర్యం కల్పిస్తూ వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయాలనీ నగర మేయర్ కూరగాయల ఉమారాణి పేర్కొన్నారు. మానసిక, దివ్యాంగ విద్యార్థులను తీర్చిదిద్దు తున్న స్నేహ సొసైటీ పాఠశాల కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, సిబ్బందిని అభినం దించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాల ఆవరణలో పండిత్ దీన్ దయాళ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ ఉమారాణి, నుడా చైర్మన్ కేశవేణు హాజరై పండిత్ దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించా రు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ వంతు బాధ్యతగా మానసిక దివ్యాంగ విద్యార్థుల ఉన్నతి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఎంత మంది దివ్యాంగ విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు వారి ఆరోగ్య పరిస్థితులను ప్రతి విషయాన్ని స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి క్లుప్తంగా ముఖ్య అతిథులకు,పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బందికి వివరించారు.నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ స్నేహ సొసైటీని 1995 లో నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసి నిర్వహించడం చూశాన న్నారు. అయితే నాటి నుండి నేటి వరకు ఎన్నో ఒడిదు డుకులు ఎదుర్కొని ఎంతోమంది దివ్యాంగ విద్యార్థుల ఉన్నతి కోసం పాటుప డడం స్నేహ సొసైటీ వ్యవస్థాపకులు ఎస్. సిద్ధయ్య, జ్యోతి దంపతులకే దక్కిందన్నా రు. అలాగే అంధ, మానసిక, దివ్యాంగ విద్యార్థుల్లో మానసిక ధైర్యం నింపుతూ మేమున్నామంటూ ఆకున్న చేర్చుకొని వారి భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేస్తు బంగారు బాటాలు వేస్తూ కృషి చేయడం ఎంతో అభినందించదగ్గ విషయ మన్నారు.. ఇప్పటివరకు ఎంతోమంది దివ్యాం గ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలతో పాటు జిల్లాను గర్వించదగ్గ స్థాయిలో ఉంచారని కొనియాడారు. పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి రావడం దివ్యాంగ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు తిలకించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. దివ్యంగ విద్యార్థులు అయిన ప్పటికీ కూడా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గురించి లూయా బ్రెయిలీ ద్వారా నేర్చుకున్న వారి జీవిత చరిత్రను ఇతర విషయాలను క్లుప్తంగా వివరించడం ఎంతో గొప్ప విషయం అన్నారు... కంటిచూపు లేనప్పటికీ స్పర్శ ద్వారా చదువుతోపాటు సాంస్కృతిక నృత్యాలు, పాటలు , యోగ చేయడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు.. ఇంతగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు, ఉపాధ్యాయ సిబ్బందిని ప్రతి ఒక్కరిని అభినందించారు... ఈ కార్యక్రమంలో పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సైతం ప్రదర్శనలు నిర్వహించారు..ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను శాలువాలు, జ్ఞాపికాలతో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోగుల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం

### –గోవింద్‌పేట్ పీహెచ్‌సీలో ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం

నిజామాబాద్ , సెప్టెంబర్ 25: ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఫార్మసీ అధికారి నారాయణతో పాటు గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మసీ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ను స్థానిక వైద్యాధికారి డాక్టర్ మానస ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ.. రోగుల ఆరోగ్యం మెరుగుపడటంలో ఫార్మసీ ఆఫీసర్ పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ప్రతి రోగిని ఆప్యాయంగా పలకరిస్తూ, చిరునవ్వుతో మందులను అందించడం ద్వారా వారికి వైద్య సేవలపై నమ్మకం కలిగిస్తారని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు సరైన మందులను అందించడంతో పాటు వాటి వినియోగంపై రోగులకు అవగాహన కల్పించడం కూడా ఫార్మసిస్ట్‌ల బాధ్యతలో ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు. రోగి కోలుకునే ప్రక్రియలో ఫార్మసిస్ట్‌లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని డాక్టర్ మానస అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్య సేవల్లో కీలక భాగస్వాములుగా పనిచేస్తున్న ఫార్మసిస్ట్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్, నర్సింగ్ ఆఫీసర్లు నళినీ దేవి, సంధ్య, ల్యాబ్ టెక్నీషియన్ మాజీద్, ఆరోగ్య పర్యవేక్షకురాలు అనసూయకుమారి తదితరులు పాల్గొన్నారు.



# గణపతి బొప్పా మోరియా...

## ఎడపల్లి గ్రామంలో ఉత్సాహంగా భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైన గణేష్ నిమజ్జన శోభాయాత్ర. శోభాయాత్రలో నృత్యాలు చేస్తూ,ఆనందోత్సాహల మధ్య పాల్గొన్న యువకులు, పిల్లలు,పెద్దలు..

ఎడపల్లి,సెప్టెంబర్ 25: (ప్రజా గళం) ఎడపల్లి పాత గ్రామంలోని సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడు శుక్రవారం నిమజ్జనానికి బయలుదేరాడు. 11రోజుల పాటు భక్తి శ్రద్దలతో భక్తులచే ప్రత్యేక పూజలు అందుకున్న గణ పయ్య గంగమ్మ ఒడికి వేళ్లారు. ఈ శోభ యాత్ర రథానికి సర్పంచ్ కందగట్ల రాంచందర్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు,సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి లు ఉత్సవ కమిటి సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శోభాయాత్ర ను జెండా ఊపి ప్రారంభించా రు. మధ్యాహ్నం శోభాయాత్ర ప్రారంభం కాగా,డిజె పాటలతో ఉత్సాహంగా యువకులు,పిల్లలు,పెద్దలు నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ గణపతి బొప్పా మోరియా తులసావలసి లౌకరియా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ శోభాయాత్ర కొనసాగింది. గ్రామంలోని వీరభద్ర గణేష్ మండలి,అంబేద్కర్ గణేష్ మండలి,మున్నూరు కాపు గణేష్ మండలి,శివాలయం గణేష్ మండలి,వీర హనుమాన్ గణేష్ మండలి తది తర గణేష్ మండలిల గణనాధులు నిమజ్జనానికి శోభాయాత్రలో బయలుదేరాయి. ఏకదంతా మంగళ మూర్తి మోరియా అంటూ భక్తులు భక్తితో గణనాథుల ను భక్తితో కొలిచారు. డిజె పాటల చప్పుళ్ల మధ్య ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ శోభాయాత్రలో పాల్గొ న్నారు. అంతకుముందు గణపతి వద్ద 11 రోజుల పాటు నిత్యపూజలు అందుకున్న గణేష్ లడ్డులకు ఉత్సాహ కమిటీ నిర్వాహకులు వేలం పాట నిర్వహిం చగా భక్తులు భక్తి తో వేలం పాటలో పాల్గొని వేల రూపా యలకు వేలంపాడి లడ్డు దక్కించుకున్నారు. ఎటువం టి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ఆదేశాలమేరకు బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు పర్యవేక్షణలో ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ పోలీస్ బందోబస్తూ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు,ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ స్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.













# టీపీసీసీ చీఫ్ సొంత జిల్లాలో గౌడ్‌ల సాంఘీక బహిష్కరణ.

## వీడీసీల ఆగడాలకు చెక్ పడేదెలా...?

## దశాబ్దాలుగా ఆ రెండు నియోజకవర్గాల్లో ఇదే అరాచకం..






నిజామాబాద్ : విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీల పేరుతో నిజామాబాద్ జిల్లాలో సమాంతర ప్రభుత్వాలు నడపే అలవాటు ఇంకా పోలేదు. ఇక్కడ దశాబ్దాలుగా బీసీలు, దళితులపై అరాచకాలు జరుగుతూనే ఉన్నాయి. సాంఘీక బహిష్కరణ పేరుతో పెద్దరాయుడి తీర్పులు వెలువరిస్తూనే ఉన్నారు. మాట వినకపోతే చాలు..ఆ కులానికి సంబంధించిన కుటుంబాలన్నింటినీ సాంఘీక బహిష్కరణ చేయడం ఇక్కడ పరిపాటి. ఆ వీడీసీలు ఇచ్చే తీర్పుకు ఆ ఊరు ఊరంతా కట్టుబడి ఉండాలి. లేదంటే వారికీ జరిమానా తప్పదు. పాలు పోపేవాడి దగ్గర్నుంచి కిరాణా సామాను అమ్మే దుకాణం వాడు... అంతా వీరిని బహిష్కరించాలి. ఎట్టి పరిస్థితుల్లో సహకరించొద్దు. మాట్లాడొద్దు. వస్తువుల అమ్మొద్దు. పట్టించుకోవద్దు.. ఇవీ ఆ పెదరాయుడి తీర్పు కట్టుబాట్లు. సమాజం ఎంత డెవలప్ అవుతున్నా.. రాజకీయంగా జనం చైతన్యవంతువుతూ వస్తున్నా.. ఇంకా ఇలాంటి చాదస్తపు కట్టుబాట్లు, నియంతృత్వ పోకడలతో ఉన్న గ్రామాలున్నాయి. దశాబ్దాలుగా ఇలాంటి కట్టుబాట్లు ఇక్కడ అమలవుతూ వస్తున్నాయి. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సొంత ఇలాఖా నిజామాబాద్ జిల్లాలో ఇలాంటి ఘటనలు తరుచూ పునరావృతమవుతున్నాయి. మహేశ్ సొంత నియోజకవర్గం బాల్కొండ పరిధిలోని ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్‌లో ఏకంగా 49 కుటుంబాలపై (39 గౌడ, 10 ఎస్సీ కుటుంబాలు) విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ సాంఘిక బహిష్కరణ విధించింది.

తొమ్మిది నెలల క్రితం ఈ వివాదానికి బీజం పడింది. తాళ్ల రాంపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుల (గౌడ కులస్థుల) సంఘానికి చెందిన 4 ఎకరాల ఈత వనాల భూమిని వీడీసీ అమ్ముకుందని, ఈత చెట్లను ధ్వంసం చేసిందని వివాదం మొదలైంది. ఆ సమయంలో సాంప్రదాయ వృత్తిని చేసుకోనివ్వకుండా అడ్డుకున్నారని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. మాపైనే ఫిర్యాదు చేస్తారా? అంటు అప్పుడు వీడీసీ తొలిసారిగా వీరిని సాంఘీక బహిష్కరణ చేసింది. ఇది పెద్ద వివాదం కావడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. తాజాగా ఆ వీడీసీ పెద్దలకు పోలీసు శాఖ నోటీసులు జారీ చేసింది. దీంతో మళ్లీ ఈ వివాదం రచ్చకెక్కింది. ఇటీవల మళ్లీ 39 గౌడ కులస్తుల తోపాటు 10 ఎస్సీ కుటుంబాలకు సాంఘీక బహిష్కరణ చేస్తూ వీడీసీ తీర్పునిచ్చింది. ఈ తీర్పును జవదాటిన వారికి 25వేల రూపాయల జరిమానా విధిస్తామని ప్రకటించింది.

దీనిపై జిల్లా సీపీ వి సాయి చైతన్యతో మొరపెట్టుకున్నారు బాధితులు. అంతకు ముందు ఆ ఊరికి వెళ్లి వీడీసీలతో చర్చలు జరిపినా ఫలితం దక్కలేదు. వీడీసీలు తమ వైఖరి మార్చుకోలేదు. తమకు ఎదురు తిరిగితే ఇదే గతి పడుతుందనేలా తీర్పులు ఇస్తూనే ఉంది. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ నియోజవర్గాల్లో ఈ తరహా వీడీసీ పెద్దరాయుడి తీర్పులు ఇక్కడ దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. వీరిని ఏ రాజకీయ పార్టీ కూడా ఎదురించదు. ఎన్నికల్లో వీరంతా ఎవరికి ఓటేయమని చెబితే వారికే ఓటేస్తారనే కట్టుబాట్లు కూడా ఉండటమే దీనికి కారణంగా చెబుతారు. అయితే ఇప్పుడిది టీపీసీసీ చీఫ్ ఇలాఖా కావడంతో రాజకీయంగా చర్చకు తెర తీసింది. మహేశ్ గౌడ్‌కు చెందిన సామాజిక వర్గానికి చెందిన వారే సాంఘీక బహిష్కరణ కావడంతో ఈ వివాదం ప్రాధాన్యతను సంతరించుకున్నది.

## సిద్దిపేట జిల్లాలో...

# పిచ్చి కుక్క వీరంగం -13 మందికి తీవ్ర గాయాలు

సిద్దిపేట జిల్లా: :సెప్టెంబర్ 25: సిద్దిపేట శివారు పొన్నాలలో గణేశ్ నిమజ్జనంలో ఓపిచ్చి కుక్క బీభత్సం సృష్టించింది. నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఒక్కసారిగా విరుచుకుపడి మొత్తం 13 మందిని తీవ్రంగా గాయపరిచింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామస్థులంతా ఆనం దోత్సాహాలమధ్య వినాయక నిమజ్జన కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఇదే సమయంలో ఓ పిచ్చికుక్క వారి వద్దకు వచ్చింది. డ్యాన్సులు చేస్తున్న వారిని చూస్తున్న స్థానికులపై ఒక్కసారిగా దాడికి తెగబడింది. 8 మందిని తీవ్రంగా గాయపరిచి అక్కడి నుంచి పారిపోయింది. అనంతరం మరోచోట వినాయక మండపాల వద్ద ఆడుకుంటున్న చిన్నారులపై దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. ఆ తర్వాత రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న కనకవ్వ అనే మహిళను వెంటాడి మరీ కరిచింది. శు నకం దాడిలో మొత్తం 13 మంది గాయపడగా.. బాధితులను చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో 8 మందిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్న వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మరో ఐదుగురికి ప్రాథమిక చికిత్స అనంతరం ఇంటికి పంపించారు. కుక్క దాడిలో ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, వినాయక నిమజ్జన వేడుకల వేళ పిచ్చి కుక్క దాడి పొన్నాలలో కలకలం రేపింది.

## హైదరాబాద్‌లో ఓపెన్ టాప్ డబుల్ డెక్కర్ బస్సులు

హైదరాబాద్ ప్రజలకు గుడ్ న్యూస్. తెలంగాణ ప్రభుత్వం ఓపెన్ టాప్ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులను త్వరలో తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీటిని ప్రవేశపె ట్టేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ బస్సుల్లో పైన ఓపెన్ టాప్ ఉంటుంది. అంటే పూర్తిగా ఓపెన్ చేసి ఉ ంటుంది. ఇక దాని కింద డెక్ ఏసీ సౌకర్యంతో సీట్లు ఉంటాయి. ఈ ఓపెన్ టాప్ ఏరియాలో కూర్చొని పర్యాటకులు సిటీ అందాల ను వీక్షించవచ్చు. నగరంలోని చారిత్రక కట్టడాలు,నిర్మాణాలు,ఇతర పర్యాటక ప్రదేశాల ను ఒకే ప్రయాణంలో ఈ బస్సుల ద్వారా వీక్షించ వచ్చు. నగరంలో పర్యాటకాన్ని ప్రోత్సహిం చేందుకు టూరిజం శాఖ ఈ బస్సులను అందు బాటులోకి తీసుకురానుంది.